నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో నూతనంగా ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పాటైంది. గ్రామానికి చెందిన అడే తులసీరాం భార్య ఆరు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో రెండు రోజుల క్రితం మృతి చెందింది. పేద కుటుంబానికి ఖర్చు నిమిత్తం మంగళవారం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు జాదవ్ పరశు రాం, సభ్యులు రాథోడ్ శ్యాంరావ్, జాదవ్ సంజీవ్, జాదవ్ దిగంబర్, జాదవ్ సురేష్, జాదవ్ సంగీత, జాదవ్ ప్రేమల బాయి, రాథోడ్ మహేందర్, జాదవ్ రామేశ్వర్, వాగ్మారే సురేష్, జాదవ్ గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.



మైనారిటీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

2024-25 విద్యా సంవత్సరానికి మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి(బాలికలు), చెన్నూరు(బాలురు)లో 5వ తరగతిలో, నూతన అడ్మిషన్ల కోసం 6,7,8 తరగతులలో మైనారిటీ సీట్ల భర్తీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రవేశం కొరకు అర్హులైన మైనారిటీ(ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్సీలు) అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షలకు మించి ఉండరాదన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రైల్వేగేటు కష్టాలు ఎప్పుడు తీరేనో..?

- ఆరేండ్ల నుండి ముందుకుసాగని ఫ్లైఓవర్ పనులు
- గేటు వేయడంతో గంటల తరబడి ప్రయాణికుల ఎదురుచూపులు

నవతెలంగాణ - సిర్పూర్(టి)

కాగజ్‌నగర్, సిర్పూర్ ప్రధాన రహదారి వేంపల్లి రైల్వేగేటును తొలగించి ఆరేండ్ల క్రితం ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు ఫ్లైఓవర్ పనులు మాత్రం ముందుకుసాగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయాణికుల బాధలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయి. నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడంతో గుత్తేదారులు పనులను అసంపూర్తిగా వదిలేస్తున్నారు. నిధులు కేటాయిస్తే రైల్వే ఫ్లైఓవర్ పూర్తయి ఉండేదని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా సుమారు మూడు మండలాలకు బస్సులు, ఇతర వాహనాలు వెళ్తుంటాయి. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు కూడా బస్సులు, ఇతర నిత్యవసర సరుకులు తరలించే వాహనాలు వెళ్తుంటాయి. కానీ నాయకులకు మాత్రం దీనిని పూర్తిచేయడంలో చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.



రైల్వే గేటు వేయడంతో వేచిచూస్తున్న వాహనదారులు

ఇంత రద్దీగా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు.



గుంతలుపడి అధ్వానంగా మారిన రోడ్డు

గేటు పడడంతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

ఈ రహదారి వెంట బెజ్జూరు, కౌటాల, సిర్పూర్ మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోగులను ప్రాణాపాయ స్థితిలో ఈ రహదారి గుండా కాగజ్‌నగర్, మంచిర్యాల, కరీంనగర్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తారు. ఈ క్రమంలో వారిని తీసుకెళ్తుండగా గేటు వేయడంతో మార్గమధ్యంలో వైద్యం అందక ప్రాణాలు పోయిన సంఘటనలు గతంలో ఎన్నో ఉన్నాయి. గర్భిణుల బాధలు చెప్పనక్కరలేదు. ఇదిలా ఉండగా సిర్పూర్ నుండి కాగజ్‌నగర్‌కు వెళ్లే రోడ్డుపై 10అడుగులకు ఒక గుంత ఉండడం వల్ల మరింత ప్రమాదకరంగా మారింది. దీంతో అటు ఫ్లైఓవర్ నిర్మించకపోవడం, రోడ్డు సరిగా లేకపోవడంతో వైద్యం సకాలంలో అందకుండా పోతోంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులతో పాటు రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని హర్కాపూర్, ఇంద్రవెల్లి తదితర గ్రామాల్లో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మామిడిగూడ, అంజి, చింతకర్ర, లీంగూడ, కొలాంగూడ, కొబ్బాయిగూడ తదితర గ్రామాల యువతులు పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏకలవ్య ఫౌండేషన్ నిర్వాహకులు దిగంబర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీల వల్ల యువతులు, మహిళల్లో దాగివున్న కళను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. యువతుల్లో పోటీతత్వం పెరిగి ఐక్యత పెరుగుతుందన్నారు. పండుగల సంస్కృతి, సాంప్రదాయాలను రాబోయే తరానికి చెప్పినవారమవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య సిబ్బంది ముత్యం, నవీన్, దిగంబర్, శంకర్ పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి



నవతెలంగాణ - పెంచికల్‌పేట్

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవరుచుకోవాలని ఎస్ఐ కొమురయ్య అన్నారు. మండలంలోని మురళీగూడ గ్రామంలో పాల్వాయి పురుషోత్తంరావు స్మారక వాలీబాల్ పోటీలను మంగళవారం సర్పంచ్ ఈశ్వరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను స్వీకరించాలన్నారు. అనంతరం మురళీగూడ యువతకు వాలీబాల్ కిట్టును అందజేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మధుకర్, నాయకులు గణపురం నగేష్, చిలువేరు భాస్కర్, ఆడె సంతోష్, బండి ప్రభాకర్, శ్రీనివాస్, వైకుంఠం, నిర్వాహకులు బద్ది శంకర్, జాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని రెబ్బనపల్లి గ్రామానికి చెందిన కుష్టపెల్లి రమేష్ భార్య గంగజమున ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని రమేష్ బాల్యమిత్రులు ఆయన కుటుంబానికి బాసటగా నిలిచారు. ఆయనతోపాటు చదువుకున్న చిన్ననాటి విద్యార్థులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి పిల్లల చదువు కూడా సహకరిస్తామని తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో 2001 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు స్థాయి సంఘాల సమావేశం

నవతెలంగాణ ఆసిఫాబాద్

ఈ నెల 18న జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని సీఈవో రత్నమాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు వారికి కేటాయించిన సమయంలో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. ఉదయం 10.30కు ప్రణాళిక మరియు ఆర్థిక, పనుల స్థాయి కమిటీ, 12.30కు గ్రామీణ అభివృద్ధి, 1.30కు వ్యవసాయం, 3గంటలకు విద్య వైద్య సేవలు, 4గంటలకు మహిళ శిశుసంక్షేమం, 5గంటలకు సాంఘిక సంక్షేమంపై సమావేశాలు ఉంటాయని తెలిపారు. అధికారులు అన్ని రకాల రికార్డులతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - కౌటాల

విద్యుత్ సరఫరాలో బుధవారం అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌటాల సబ్‌స్టేషన్ పరిధిలోని చీపురుదుబ్బ ఫీడర్ మరమ్మత్తుల కోసం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు. గురుడుపేట, కన్నెపెల్లి, బోదంపల్లి, కనికీ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహరించాలని కోరారు.

ఆర్మూర్ రైల్వే లైన్ కోసం రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా వాసుల ఏళ్ల నాటి కల అయిన ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వే లైన్ సాధించేంత వరకు పోరాడతామని రైల్వే లైన్ సాధన కమిటీ నాయకులు స్పష్టం చేశారు. రైల్వే లైన్ పనులను ఆదిలాబాద్ నుండే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుండి కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభమైన దీక్షలకు పలువురు నాయకులు మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్‌కు రూ.5700 కోట్లు కేటాయించారని, ప్రస్తుతం సర్వే దశలోనే పనులు ఉన్నాయని తెలిపారు. రైల్వే లైన్ పనులు ఆదిలాబాద్ నుండే ప్రారంభించాలని, ముందుగా ఆదిలాబాద్ టూ ఆర్మూర్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే లైన్ పనులు పూర్తయి



సర్వీసులు పెరిగితే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయమై కేంద్రం దృష్టి సారించి జిల్లా వాసుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహారదీక్షలో సాధన కమిటీ చైర్మన్ నారాయణ యాదవ్, గౌరవ అధ్యక్షులు సంద అశోక్, నాయకులు సిర్ర దేవేందర్, నరేందర్, చిల్క దేవిదాస్, కందుల రవీందర్, రామోజీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉంటా

- కంది సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఓడిపోతే తాను అమెరికా పోతానని ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఓడినా ప్రజల మనిషిగా ఆదిలాబాద్ ప్రజల కోసం ఇక్కడే ఉంటానని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు సంజయ్‌నగర్ నివాసి ఖిజర్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చేరికల సమావేశంలో పాల్గొన్నారు. కాలనీకి చెందిన పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కంది మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలతోనే బీఆర్ఎస్ పనైపోయిందని, రానున్న ఎన్నికలలో అది పోటీ ఇచ్చే స్థాయిలో లేదన్నారు. ఇక ఏ ఎన్నికలేవైనా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో కొస్తుందని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని తాను ముందే చెప్పానని తెలిపారు. పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బాగా పని చేస్తే స్వాగతిస్తామని, లేకుంటే కచ్చితంగా ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి పదేళ్ల వరకు ఢోకా లేదని, అనుకున్నదానికంటే ఎక్కువే అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ముడుపు దామోదర్‌రెడ్డి, మైనారిటీ నాయకులు ఎం.ఎ. షకీల్, సాత్నాల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, రూపేష్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఉయిక ఇందిరా పాల్గొన్నారు.

కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ - హాజీపూర్

ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, సకల జనులను, సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ తీసుకురావడంలో ముందుండి పోరాడిన వ్యక్తి కోదండరాం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కోదండరాం విద్యార్థి నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి విద్యార్థి నిరుద్యోగులకు మనోధైర్యం కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావంతుడైన కోదండరాంను విద్యాశాఖ మంత్రి చేయడం వలన విద్యా వ్యవస్థ బాగుపడుతుందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రయోజకులు అవుతారన్నారు. కార్యక్రమంలో వీజేఏసీ నాయకులు బచ్చలి ప్రవీణ్‌కుమార్, టీవీయువీ చిప్పగుర్తి శ్రీనివాస్, ఎస్ఎస్ఎఫ్ జుమ్మిడి గోపాల్, బీసీవీఎస్ షేక్ సల్మాన్, రేగుంట క్రాంతికుమార్, పురేళ్ల నితీష్, బి.అభిరామ్, అఖిల్, శేఖర్, నరేష్, కుమార్‌స్వామి, సిద్దు, మురారి, తరుణ్ పాల్గొన్నారు.



మండల సమస్యలు పరిష్కరించేందుకు కృషి



నవతెలంగాణ-బోథ్

మండల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. పట్టణంలోని పరిచయ గార్డెన్‌లో మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి సమస్యకు పరిష్కారం దిశగా కృషి చేద్దామని పేర్కొన్నారు. త్వరలో సీఎం దృష్టికి నియోజకవర్గ ప్రతి సమస్యను తీసుకువెళ్తామన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కలిసికట్టుగా పని చేయాలని పేర్కొన్నారు.

రక్తదానం మహాదానం



నవతెలంగాణ-నస్పూర్

రక్తదానం మహాదానమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో శ్రీరాంపూర్ ఏరియాలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో శ్రీరాంపూర్ ప్రాంతంలో కార్మికులు భారీ మెజార్టీతో గెలిపించిన సందర్భంగా ఏఐటీయూసీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని సీతారామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో శ్రీరాంపూర్ కార్మికులు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించినందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘంగా సామాజిక బాధ్యతతో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకత్వం పని చేస్తుందన్నారు. ఈ రక్తదాన ఏర్పాటు చేసిన నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్‌రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, ఆఫీస్ బేరర్స్ రాచర్ల చంద్రమోహన్, ప్రసాద్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శులు మురళిచౌదరి, సిహెచ్ నవీన్‌రెడ్డి, కామెర వేణు, గునిగంటి నరసింగరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, ఆకుల లక్ష్మణ్, జిపి రావు పాల్గొన్నారు.

సందుల శశాంక్ స్మారక క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని తాళ్లపేటకు చెందిన సందుల శశాంక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు కంది సతీష్ తెలిపారు. మండల స్థాయి పోటీలలో 8 జట్లు పాల్గొనగా మొదటి స్థానంలో రాంపూర్, రెండవ స్థానంలో లింగాపూర్ నిలిచాయి ఈ సందర్భంగా వారికి బహుమతులను అందజేశారు. నిర్వాహకులు కంది సతీష్ మాట్లాడుతూ సందల శశాంక్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో స్నేహభావం పెంపొంది వారి నైపుణ్యం వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంతారావు, వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

పిల్లలకు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రంలోనే

నవతెలంగాణ-ఇచ్చోడ

చిన్న పిల్లలకు చదువు, ఆటలు, మాటలకు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రంలోనే అని దుబార్‌పేట్ గ్రామ సర్పంచ్ చాహకటి అభిమాన్ అన్నారు. మంగళవారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని అధికారులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గంగమ్మ, వార్డ్ సభ్యులు సలాంరావు పటేల్, రాజు, మడావి గంగాధర్, గ్రామస్తులు జంగ్, రవి, శ్రీధర్ పాల్గొన్నారు.



అటవీ జంతువుల సంరక్షణపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని తర్కాపల్లి, లక్ష్మీపూర్, నవెదరి గ్రామాల్లో మంగళవారం ఆసిఫాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అప్పలకొండ ప్రజలకు అటవీ జంతువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. పులి పశువులపై దాడి చేస్తే తక్షణ సాయంగా పశువుల యజమానికి రూ.5వేలు అందిస్తామన్నారు. పులి కానీ, పులి అడుగులు కానీ కనబడితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీ సంరక్షణ అందరి బాధ్యతని, చెట్లను నరకవద్దని గ్రామస్తులకు సూచించారు. ఇటీవల పులి దాడిలో మరణించిన ఆవు యజమాని కుమురం భీంరావుకు తక్షణ సాయంగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు అటరొద్దీన్, లక్ష్మణ్, ఎఫ్‌బీఓ రామ్మూర్తి, గ్రామపటేల్ జగంత్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-లోకేశ్వరం



మండలంలోని సాత్గం గ్రామం నుండి భైంసాకు అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం ఎస్సై సాయికుమార్ పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. తదుపరి చర్యలకు తహసీల్దార్‌కు అప్పగించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని అదనపు కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామపంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణలో భాగంగా పంచాయతీ కార్యదర్శి పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విధుల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీ పరిశీలించారు. గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. పని తీరు మార్చుకొని సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని పలు వీధులు పరిశీలించారు. తనిఖీ నివేదిక జిల్లా కలెక్టర్‌కు నివేదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట డీపీఓ శ్రీలత, ఎఫ్ఆర్ఓ అవినాష్, ఎంపీడీఓ శేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్, ఎస్సై సల్ల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.

ఎస్పీని కలిసిన జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం కలిసి పూల బొకే అందించి అభినందనలు తెలియజేశారు. అలాగే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మీయతను చాటుకున్నారు. అనంతరం నూతన ఎస్పీతో కలిసి పలు విషయాలపై చర్చించారు. ఎస్పీని కలిసిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజానీ, గంద్రత్ రమేష్, మార్శెట్టి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు, సంద నర్సింగ్, మెట్టు ప్రహ్లాద్, సాజిదొద్దీన్, రాజన్న, ఇజ్జగిరి నారాయణ, కుమ్ర రాజు, సేవ్వ జగదీష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సామాజిక సేవలు చేస్తేనే పలువురికి ఆదర్శం



నవతెలంగాణ-బోథ్

ప్రజలకు సామాజిక సేవలు అందిస్తేనే పలువురికి ఆదర్శంగా నిలుస్తారని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఇంకా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. అలాగే సొసైటీ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు నా సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ అనిల్ మాసం, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నాయకులు మహేష్, నిరంజన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని హీరాపూర్(డి) గ్రామానికి చెందిన పవార్ దేవ్‌రావ్ కనిరాం ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో శ్రీరాంనాయక్, నారాయణ్ నాయక్, స్థానిక సర్పంచ్ రాథోడ్ దర్మా నాయక్, చంద్రకాంత్ జాదవ్, ఆడే ప్రకాష్, రాథోడ్ అనిల్, హైమద్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు సమస్యను పరిష్కారించుకోవాలి

నవతెలంగాణ-ఇచ్చోడ

విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకొనే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విలేకరులతో డీఈ హరికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 18న ఇచ్చోడ, బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారా వేదికను ఇచ్చోడ విద్యుత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జరుగుతుందన్నారు, సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరూ ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించే వేదికలో పాల్గొని పరిష్కరించుకోవాలని తెలిపారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 5 గురిపై కేసు నమోదు, 4 గురు అరెస్ట్, ఒకరు పరారీ
- 7 ద్విచక్ర వాహనాలు, ఆటో, టీవీ, కెమెరా, వెండి వస్తువులు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జల్సాలకు అలవాటు పడి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నేరస్తులను కనుగొని ఏడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక టీవీ, ఒక కెమెరా పలు వెండి ఆభరణాలను నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకుని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1 మహమ్మద్ ఎజాజ్, ఏ3 అజయ్ రవీంద్రనగర్, ఏ4 రాజేశ్వర్, ఏ5 షేక్ సమీర్ నలుగురు అరెస్ట్ కాగా, ఏ2 సయ్యద్ మున్వర్ పరారీలో ఉన్నారు. కాగా ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పలు మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేస్తూ మహారాష్ట్రలోని కిన్వట్ ప్రాంతంగా అమ్ముతున్నటువంటి అంతర్ రాష్ట్ర ముఠా గుట్టరట్టు చేశామన్నారు. మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేసిన మొహమ్మద్ ఏజాజ్ అనే వ్యక్తిని ఆదివారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి. సాయినాథ్, సీసీఎస్ సిబ్బంది ఒక టీమ్‌గా ఏర్పడి, దొంగతనాలు జరిగిన చోట అనేక సీసీ కెమెరాలు పరిశీలించి, వాటి ఆధారంగా పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు. కైలాష్ నగర్‌కి చెందిన షేక్ ఏజాజ్ అనే వ్యక్తి జిల్లాలో ఐదు మోటార్ సైకిళ్లు, నిజామాబాద్ జిల్లాలో ఒక ఆటో, రెండు మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేసి మహారాష్ట్ర, కిన్వాట్‌కి చెందిన బబ్లూఖాన్‌కి రెండు మోటార్ సైకిళ్లు అమ్ముకున్నట్లు తెలిపారు. మిగతా ఐదు మోటార్ సైకిళ్లు, ఒక ఆటోను తన ఇంటి వద్ద ఉంచినట్లు ఒప్పుకొగా, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కిన్వట్‌కి చెందిన బబ్లూ ఖాన్ వద్ద రెండు మోటార్ సైకిళ్లు, ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్నట్లు, అదేవిధంగా గత నెలలో షేక్ ఎజాజ్, మోయిజ్‌లు కలిసి హౌసింగ్ బోర్డులో దొంగతనం చేసిన కేసులో ఒక సోనీ టీవీ, కెమెరా, వెండి వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన వారు కూడా పలు నేరాలలో నేరస్తులని తెలియజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సీఐ కే.సత్యనారాయణ, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి సాయినాథ్, ఎస్ఐ లక్ష్మయ్య, ఐటీ కోర్ సిబ్బంది సంజీవ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు

నవతెలంగాణ-ఉట్నూర్



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని ఎంపీ సోయం బాపురావు అన్నారు. మంగళవారం ఉట్నూర్ పట్టణంలోని కుమురంభీం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆన్‌లైన్‌లో పీఎం నరేంద్ర మోదీ సంభాషణను టీవీలో చూసి ఆదివాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆదివాసుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వారికి కోసం పదకొండు కనీస సౌకర్యాలకు గాను రూ.24కోట్లతో తొమ్మిది మంత్రిత్వ శాఖల సమన్వయంతో నిధులను కేటాయించామని సూచించారు. జెడ్పీచైర్మెన్ జనార్ధన్ రాథోడ్ మాట్లాడుతూ కొలాం, తోటి, ఆదివాసులకు పీఎం మోదీ చెప్పిన పథకాలు తప్పకుండా అందేలా చూడటమే మన బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు అభివృద్ధి చెందాలంటే కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చే పథకాలు సక్రమంగా ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నాయకులు చెప్పినట్లు రాష్ట్ర, కేంద్రం నుంచి వచ్చే నిధులను, పథకాలను కొలాం తోటి ఆదివాసులకు అందేలా చూస్తానని ప్రతిది ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆధార్ కార్డు లేని వారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు. సీఎస్‌సీ ద్వారా కొందరికి కులధృవీకరణ సర్టిఫికెట్, పీఎం జన్ మన్ లబ్ధిదారులకు గ్యాస్‌లను అందజేశారు. అనంతరం అంబులెన్సు సౌకర్యాలను పరిశీలించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్, డీడీ దిలీప్ కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆపన్న హస్తం



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రానికి చెందిన అవునూరి కార్తీక్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అలాగే బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు ఇర్షద్ అలి మంగళవారం ఆయనను పరామర్శించి, యువకుడికి వైద్యం ఖర్చుల కొరకు తన వంతుగా రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. అదేవిధంగా ఇంకొంత మంది తనకు దాతలుగా ముందుకొచ్చి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట యువకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మహాగావ్ గ్రామంలో హనుమాన్ మందిరంలో నిర్వహించిన సత్సంగ్ సోహల ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరాం నాయక్, ఐటిడిఎ ఈఈ భీంరావ్, మాజీ జెడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుస్కర్, సర్పంచ్ యశ్వంత్‌రావ్, బంజారా రాష్ట్ర నాయకులు రెడ్డి నాయక్, నాగోరావ్ జాడే, దేవిదాస్ పవార్, సకారాం మహారాజ్, గణేష్ మహారాజ్, దశరథ్ మహారాజ్, చౌహాన్ రఘునాథ్ పాల్గొన్నారు.

అయోధ్య రాములోరి అక్షింతల వితరణ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో సోమవారం అయోధ్య రాములోరి అక్షింతలు వితరణ చేశారు. ప్రతీ ఒక్కరూ అయోధ్య రామాలయ విగ్రహ ప్రాణప్రతిష్టాపన రోజు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సర్పంచ్ ఉల్వజీ హైమావతి రాజు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, రాజ్ కుమార్, సుమంత్, రాకేష్, నితీష్, సాయన్న, అఖిల్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ముక్తపూర్ (కొలంగూడ) గ్రామంలో మంగళవారం కొలాం గిరిజనులకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామంలో నివసిస్తున్న 30 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రోజు రోజుకు చలి తీవ్రత ఎక్కువ అవ్వడంతో మారుమూల పీవీటీజీ గ్రామాల ప్రజలు చలితో బాధ పడుతున్నారని చలినుంచి వారికి రక్షణ కల్పించడానికి తన వంతు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంజీ గొండ్ ఆశయ సాధన సమితి చైర్మెన్ మర్సుకొల తిరుపతి, గ్రామపటేల్ సిడం లక్ష్మణ్, ఆత్రం నాగోరావ్, రాంశావ్, సోనేరావ్ ఆత్రం నాగుబాయి ఉన్నారు.

ఘనంగా బొంతెమ్మ బోనాలు

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీ పరిదిలో గల మేరగూడ గ్రామంలో బొంతెమ్మ బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మానెపెల్లి రాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మిషాన్‌లతో అమ్మవారికి బోనాలను సమర్పించారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



నవతెలంగాణ-జన్నారం

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఎంపికైన రేండ్లగూడ గ్రామానికి చెందిన దాముఖ సరిత, కామంపల్లి గ్రామానికి చెందిన సుమలతకు సిలిండర్లను పంపిణీ చేశామని హరిహర భారత్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ రాజశేఖర్, మేనేజర్ నరేష్ తెలిపారు.

ఉచిత సర్వీస్ క్యాంపును అందించిన ఆర్ శెట్టి విద్యార్థులు



నవతెలంగాణ-ఉట్నూర్

స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో గత 29 రోజుల నుంచి టూ విల్లర్ మెకానిక్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో 25మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నట్టు ఆర్ శెట్టి డైరెక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టూ విల్లర్ వాహనాన్ని ఉచితంగా సర్వీసులు చేశారు. మంగళవారం ఉచిత సర్వీస్‌లను వినియోగదారులు వినియోగించుకున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కొన్ని రోజుల్లో శిక్షణ పూర్తి చేసి టూ విల్లర్‌లను రిపేరు చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆశన్న, మల్లయ్య, సతీష్ టూ విల్లర్ మెకానిక్ శిక్షకుడు షకీల్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సర్ఫరాజ్ సూచించారు. మంగళవారం మండలంలోని బుర్కి గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ క్యాంప్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దాదాపు 62 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఆరోగ్య కార్యకర్తలు పవర్ ప్రేమ్ సింగ్, ముయ్యాల మోతి, ల్యాబ్ టెక్నిషియన్ సుష్మ స్టాఫ్ నర్స్ సుజాత, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన బీసీ సంఘం నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ గౌస్ ఆలంను జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పోతారం నర్సాగౌడ్, కోశాధికారి జెక్కిసీవార్ అంజయ్య కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ యాదవ్, అశోక్, సత్యనారాయణ, విజయ్, మందపల్లి శ్రీనివాస్, వేణు, రాము మహిళలు, నాయకులు ఉన్నారు.

2కే రన్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే 2కే రన్‌ను విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీలత కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ల ఆదేశానుసారం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) క్యాలెండర్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, నూతన ఓటర్లు, యువఓటర్లు, ఆయా గ్రామాల బీఎల్ఓలు హాజరై 2కే రన్‌ను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వి.గంగాధర్ ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని వెల్లి గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు స్థావరంపై దాడి చేసినట్టు ఎస్ఐ సాగర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం 6గంటలకు వెల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే అందిన పక్కా సమాచారం మేరకు దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.3620 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గ్రామాల్లో పేకాట ఆడినా, దేశీదారు, గుడుంబా, గంజాయి విక్రయించినా అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయలపాలైన ఎల్ఐసీ ఏజెంట్ పార్వతి శ్రీనివాస్‌కు శ్రీమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో రూ.18,200 ఆర్థిక సాయాన్ని సోమవారం కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్‌రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి తిరుపతి, సభ్యులు తౌటి ప్రభాకర్, సోతుకు బాలకృష్ణ, ముంజం బాబురావు, దేవాజి, శ్యామ్ రావు, శ్రీనివాస్, నాగమణి, జాడి మంజుల, అఖిల్ తేజ్ తౌటి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-బెజ్జూరు



మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ కుటుంబాన్ని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంగళవారం పరామర్శించారు. కొట్రంగి రామకృష్ణ తండ్రి పోచయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సకారాం, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు జగ్గాగౌడ్, సర్పంచ్‌లు రవికుమార్, తిరుపతి, బుజాడి శేఖర్, ఎంపీటీసీలు శ్రీనివాస్, వెంకన్న, మండల కోఆప్షన్ సభ్యుడు భశరత్‌ఖాన్, నాయకులు ఇస్తారి, పుల్లూరి సతీష్, మహేష్, నరేందర్‌గౌడ్, జావిద్ అలీ, అమీర్, తులసిరామ్, పెంటయ్య పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని చిర్రకుంట అటవీ సెక్షన్ అధికారి సాయిచరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని షాకస్ గోంది గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చడం, జంతువులను వేటడడం, ఉచ్చులు వేయడం, విషప్రయోగం చేయడం నేరమన్నారు. ఎవరైనా అనుమానితులు కన్పిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. పశువులు ఏవైనా అటవీ జంతువుల బారిన పడితే తక్షణ సాయం కింద రూ.5000 అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం జంతువుల సంరక్షణకు సంబంధించి గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీటు అధికారి ఎం.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మడవి సీత తిరుపతి పాల్గొన్నారు.

ఆదివాసీ కుటుంబాలకు పోలీసుల అండ



నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలోని కోనంగూడ, పటేల్‌గూడ ఏజెన్సీ గ్రామాల ఆదివాసీ కుటుంబాలకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా రెబ్బెన పోలీసులు అండగా ఉంటారని ఎస్సై డి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కోనంగూడ, పటేల్‌గూడ గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన కుటుంబాలకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజల శ్రేయస్సే పోలీసుల ధ్యేయమన్నారు. ఎవరైన గంజాయి సాగు లేదా గుడుంబా తయారుచేసిన, విక్రయించిన, రవాణా చేసినట్టు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి రహిత గ్రామంగా గుర్తించడంతో ప్రతి ఒక్కరు ముందుకురావాలన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. తల్లిదండ్రులు చక్కగా చదివించుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎళ్లవేళల కృషి చేస్తుందన్నారు.

మెడికోకు స్వేరోస్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని సులుగుపెల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెడికోకు స్వేరోస్ నాయకులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. బోర్కుట్ రామయ్య-మీరాబాయి దంపతుల కుమారుడు బోర్కుట్ అనిల్‌కు కరీంనగర్‌లో ఎంబీబీఎస్ సీటు రాగా కోర్సు చదవడానికి ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఐ అమెరికాలో ఉన్న జాడే చంద్రశేఖర్ సహకారంతో స్వేరోస్ నాయకుడు డోంగ్రి సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్వేరోస్ కౌటాల మండల అధ్యక్షుడు సోనులే గణపతి, ఉపాధ్యక్షుడు ఇగురపు లక్ష్మణ్, సెక్రటరీ అంజయ్య, స్వేరోస్ నాయకులు నవీన్, ముక్తేశ్వర్, అమర్‌దాస్, కుమ్మరి శ్రీనివాస్, జనార్ధన్, నిఖిల్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మామిడిగూడెంకు చెందిన భుఖ్య తిరుపతి నాయక్‌ను యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షుడిగా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుల రాకేష్ నియమితులైనట్లు తెలిపారు. మంగళవారం తిరుపతికి నియామక పత్రాన్ని అందజేశారు. సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను మండల ఉపధ్యాక్షులుగా నియమించిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ నాయక్, సాయి నాయక్, శశిధర్ నాయక్, రమేష్ నాయక్, నరేష్, శ్రీధర్, శ్రీను పాల్గొన్నారు

గిరిజనుల అభివృద్ధికి 'పీఎం జన్ మన్' పథకం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (జన్ మన్)పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన్ మన్ పథకం ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా అధికారులు, జిల్లాలోని ఆదివాసులు, గిరిజనులు పాల్గొన్నారు. దేశ ప్రధాని చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం రూ.24 వేల కోట్లతో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, దేశంలోని 15 రాష్ట్రాలలో గల 22 వేల గ్రామాలను గుర్తించి 39 లక్షల గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. పక్కా ఇండ్ల నిర్మాణానికి లక్ష మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలలోకి నేరుగా అవసరమైన డబ్బులు జమ చేయడం జరుగుతుందని, 1000 కిలోమీటర్ల విస్తీర్ణంలో రోడ్ల నిర్మాణం, 27 వేల ఇండ్లకు నల్ల కనెక్షన్లు, 503 గ్రామాలకు మొబైల్ టవర్స్, 300 గ్రామాలకు విద్యుత్ కనెక్షన్లు, 10 వేల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు, 5 లక్షల విలువ గల ఉచిత వైద్య సదుపాయంకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజన ఆదివాసీలకు అందించడంతో పాటు అవసరమైన ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 468 గ్రామాలను గుర్తించి అందులో 55 వేల మంది గిరిజనులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించి వారి అర్హతల మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 149 ఆవాసాలలో సురక్షితమైన గృహనిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య ఆరోగ్యం-పోషకాహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన గిరిజన పీవీజీటీ కుటుంబాలు సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రధాని ప్రసంగం వింటున్న కలెక్టర్, ఎమ్మెల్యే కోవలక్ష్మి

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ విజేత రంగారెడ్డి జిల్లా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఆదర్శ క్రీడా బాలికల పాఠశాలలో గత రెండు రోజులుగా కొనసాగిన 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో రంగారెడ్డి జిల్లా జట్టు ప్రథమ స్థానం సంపాదించింది. రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సామల పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ పోటీలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రెండు రోజులపాటు క్రీడలు నిర్వహించడానికి ఎంతో మంది కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన రంగారెడ్డి, ద్వితీయ స్థానం సంపాదించిన వరంగల్, తృతీయ స్థానంలో నిలిచిన ఆదిలాబాద్ జట్లు ఈ నెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటారని అన్నారు. గెలుపొందిన జట్లను హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోనే శ్యామ్ సుందర్ రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రమదేవి, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, జీసీడీఓ శకుంతల, ఏసిఎంఒ ఉద్ధవ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ సంఘం వివిధ జిల్లాల కార్యదర్శులు లక్ష్మణ్, శంకర్, తిరుమల్, టోర్నమెంట్ పర్యవేక్షకుడు దిపక్ ప్రసాద్, తెలంగాణ రెఫరీ బోర్డ్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్లు కడతల రాకేష్, విష్ణుకాంత్ ఆచార్య, కోచ్‌లు అరవింద్ సునార్కర్, సుధీర్, తిరుమల్, మినా, పద్మిని, పీడీ సదానందం, పిఈటీలు కళ్యాణ్, సాయి, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.



రెండవ స్థానంలో నిలిచిన వరంగల్ జట్టు



మూడవ స్థానంలో నిలిచిన ఆదిలాబాద్ జట్టు

జాబ్‌కార్డ్ ఆన్‌లైన్ కేంద్రం ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



భవన నిర్మాణ కార్మికులకు జాబ్ కార్డ్ జారీ చేసేందుకు ప్రతి మండల కేంద్రంలో ఆన్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్‌తో కలిసి కలెక్టర్ బొర్కాడే హేమంత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ రంగంలో వేల సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని, వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేయించడం కోసం మీసేవ సెంటర్లకి కార్మికులు వెళ్తుంటే ఎక్కువ సమయం పడుతుందని సాకుతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేయడం లేదన్నారు. దీని వల్ల ఎక్కువ మంది కార్మికులు నష్టపోతున్నారని, ఇప్పటికీ చాలామంది కార్డ్ లబ్ధిదారులుగా ఆన్‌లైన్ సెంటర్‌లో ప్రక్రియను నమోదు చేయకపోవడంతో చాలామంది కార్మికులు లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. జాబ్ కార్డుల నమోదు ప్రక్రియకు కార్మికులు మీసేవ సెంటర్లకు వెళ్తుంటే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ కార్మికులకు ఇకనుంచి ఏ ఇబ్బందులు లేకుండా చూస్తానని మీసేవ ప్రతినిధులు అధిక చార్జీలు వసూలు చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముగిసిన మండలస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

ఇటీవల ప్రారంభమైన మండలస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిసాయి. విజేతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహించినట్టు గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి అన్నారు. గత మూడు రోజుల పాటు కబడ్డీ పోటీలు మండలంలోని గోలేటి బస్టాండు ఏరియాలో నిర్వహించినట్టు తెలిపారు. పోటీల్లో నర్సాపూర్ జట్టు విజయం సాధించగా మొదటి బహుమతి రూ.1016 వేలు నగదు ప్రోత్సహకం అందజేశారు. రెండో బహుమతి రూ.5016 పెర్కపల్లి జట్టు గెలుచుకుందని తెలిపారు. మండలంలోని గోలేటి గ్రామ యూత్ క్రీడా అభిమాన దాతల సహకారంతో మూడు రోజుల పాటు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ పోటీలకు స్థానిక ఎస్సై డి చంద్రశేఖర్, జర్పుల శివాజీ, కుందారపు నరేష్, రాజేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో గోలేటి గ్రామ పెద్దలు దుప్పా నాయక్, బలరాం నాయక్, ఎల్ రమేష్, రవి, రాజు, శంకర్, ఆజ్మీరా బాబురావు పాల్గొన్నారు.



పేకాట స్థావరాలపై దాడి.. 22 మంది అరెస్టు



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ పట్టణంలోని తిరందాజ్ బస్తీలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద రూ.27 వేల నగదుతోపాటు 6 సెల్‌ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరందాజ్ బస్తీలోని ఓ రూమ్‌లో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం రాత్రి కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న మద్రి రాజు, శ్రీనివాస్, రమణయ్య, రాంచందర్, ఆబిద్, వెంకటేష్, అశోక్, మహేష్, షరీఫ్, రవిలు పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నగదు, సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

భూపాలపట్నంలో 12 మంది అరెస్టు

సిర్పూర్(టి) : మండలంలోని భూపాలపట్నం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు ఎస్సై దీకొండ రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.15,400 వేల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా విద్యార్థులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మంగళవారం నుంచి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ ఉపేందర్‌లు మాట్లాడుతూ గత నెల ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో మంచి క్రీడా ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన చునర్కర్ కార్తీక్, యువరాజ్, శ్రీశాంత్, విష్ణువర్ధన్, నాగరాజు, శ్రావణ్ ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారిని జిల్లా విద్యాధికారి అశోక్, పీడీ శంకర్, పీఈటీ యాదగిరి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సాంబశివరావు అభినందించారు.

కాగజ్‌నగర్‌లో ఘనంగా సంక్రాంతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతలు వేకువ జామున లేచి ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు వేసి, అవుపేడతో గొబ్బెమ్మలు, నవధాన్యాలు, రేగుపళ్ళు, పూలు పెట్టి పూజలు నిర్వహించారు. పిల్లలకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో చిన్న, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు నోములు కొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఇంటింటా పిండి వంటలు చేశారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఏడాదిలో పన్నెండు సార్లు 12 రాశుల్లో సూర్యుడు సంక్రమణ జరుతుందని పూర్వీకులు చెబుతుంటారు. అలాగే సూర్యుడు ధన రాశి నుంచి మకర రాశిని ప్రవేశించే రోజును సంక్రాంతి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఉచిత కంటి వైద్యశిబిరం



నవతెలంగాణ-కౌటాల

జాన్వీ విజన్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం మండలకేంద్రంలోని విజన్ కేర్ ఆస్పత్రిలో నిర్వహించినట్టు జీఆర్ సర్కార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నారాయణ్ సర్కార్ తెలిపారు. ప్రతి మంగళవారం కౌటాల, చింతలమానెపెల్లి, బెజ్జూరు మండలాలకు చెందిన కంటి వైద్య బాధితులు ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. మంగళవారం 36 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమున్న వారిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు బెల్లంపల్లికి పంపించి ఆపరేషన్ చేయించనున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యురాలు సీమా సర్కార్ పరీక్షలు నిర్వహించారు.

ఘనంగా కైట్ ఫెస్టివల్

నవతెలంగాణ-జన్నారం



మండలంలో కైట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తాలోని మైదానంలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ షా ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా పాల్గొని పతంగులు ఎగురవేశారు. కైట్ ఫెస్టివల్లో విజేతలుగా, నిలిచిన జన్నారం గ్రామానికి చెందిన వ్యక్తి మొదటి స్థానంలో నిలవగా వారికి రూ.5000 మొదటి బహుమతిగా, పొన్కల్ గ్రామానికి చెందిన వ్యక్తి రెండవ స్థానంలో నిలువగా రూ.3,000 రెండవ బహుమతి సోహెల్షా అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జిల్లా నాయకులు అస్మత్, సాయి గణేష్, తరుణ్, బన్నీ, నాగరాజు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఫసియుల్లా పాల్గొన్నారు.

ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని సాలేగూడ గ్రామానికి చెందిన కుడిమేత గంగు(52) సోమవారం మద్యానికి బానిసై మద్యం మత్తులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సాలేగూడకు చెందిన కుడిమేత గంగు సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి సాలేగూడ గ్రామ శివారులోని అటవి ప్రాంతంలో చెట్టుకు చున్నీతో ఉరి వేసుకోగా అటుగా వెళ్తున్న గొర్ల కాపరి చూసి సమాచారం ఇచ్చాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థులకు వరం లాంటివి



నవతెలంగాణ-మందమర్రి

పేద విద్యార్థులకు గురుకులాలు వరం లాంటివని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్ అన్నారు. మంగళవారం మందమర్రి సింగరేణిహై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులు ఐదో తరగతి ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. జనవరి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నతస్థాయి చదువులు చదువుకునేందుకు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట్ర మహిళా కోకన్వీనర్ ఉప్పులేటి గోపిక, తోకల నిరోష, దాసరి రాజనర్సు, సంగి సంతోష్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు నగదు బహుమతులు అందజేత

నవతెలంగాణ-జైపూర్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మిట్టపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు కాంగ్రెస్ నాయకులు నగదు బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా మిట్టపల్లి గ్రామంలో మంగళవారం ముగ్గుల పోటీ విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ఆ పార్టీ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. చెన్నూర్ నియోజకవర్గంలో గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగ గెలుపొందిన సందర్భంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిచినట్లు పేర్కొన్నారు. మొదటి స్థానంలో నిలిచిన కావ్యకు బహుమతితో పాటు నగదుగా రూ.2,116, రెండవ స్థానంలో నిలిచిన తేజస్వీ రామప్రియకు బహుమతితో పాటు నగదు రూ.1,116, మూడవ స్థానంలో నిలిచిన చరిష్మాకు బహమతితో పాటు రూ.516 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు రమేష్, నాగరాజు, నగేష్, లింగయ్య పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ

- ఎడ్లబండ్ల ఆటలు.. ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్రాంతి పండుగ సంబరాలు మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించగా పండగ సందర్భంగా మండలంలోని బాబాపూర్ గ్రామంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఎడ్ల బండి పోటీలను ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ సమక్షములో నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.2 వేలు, రెండవ స్థానంలో నిలిచి వారికి రూ.వెయ్యి మహుమతిని ఎంపీపీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, సర్పంచ్ వరలక్ష్మి, గ్రామ పెద్దలు శంకర్, కిషన్, గణపతి, రాజన్న, నాయకులు పెంటయ్య, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

మహిళలకు రంగవల్లుల పోటీలు

మండలంలోని ఈదులవాడ గ్రామంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని ఎంపీపీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సర్పంచి భీమేష్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఎంపీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, అసిఫాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరి వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఓటరు జాబితాకు రాజకీయ పార్టీల పాత్ర కీలకం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీఓ సురేష్‌లతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా ఇతర వివరాల సవరణ కొరకు బూత్ స్థాయి అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మరణించిన వారి వివరాలు జాబితా నుంచి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసుల ప్రక్రియ పూర్తి చేసి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్యా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

మహా పాదయాత్రతోనే

చట్టసభల్లో బీసీల వాటా సాధ్యం

- ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్



అభివాదం చేస్తున్న ఓబీసీ జేఏసీ నాయకులు

నవతెలంగాణ-హాజీపూర్

ప్రజాస్వామిక ఉద్యమాల్లో అత్యున్నత పోరాటమైన మహా పాదయాత్రతో బీసీలకు చట్టసభల్లో వాటా సాధించగలమని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో మంచిర్యాల జిల్లా బీసీ ఐక్య వేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన మహా పాదయాత్ర సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే చట్టసభల్లో వాటా ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఉద్యమాలకు నేతృత్వం వహించిన ఆదిలాబాద్ ప్రాంత బీసీ టైగర్ కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల స్ఫూర్తిదాయక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ మోడీ గత పదేళ్ళుగా భారతదేశానికి ప్రధానిగా ఉన్నా బీసీల కోసం ఏమి చేయాలేని నిస్సహాయక స్థితిలో ఉన్నాడని, చట్టసభల్లో బీసీలకు వాటా లేనంతకాలం దేశ ప్రధాని కూడా ఏమి చేయలేడని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన అనుభవం, చరిత్ర, తెగువ కలిగిన తెలంగాణ ప్రాంతం నుండే బీసీ ప్రజల విముక్తి పోరాటానికి నాంది పలకడం గొప్ప విషయమని, ఆల్ ఇండియా ఓబీసీ ఆది సమావేశం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభం కావడం కూడా విజయానికి సూచికని అన్నారు. ఓబీసీ జేఏసీ నేతృత్వం వహిస్తున్న సాయిని నరేందర్‌కు మంచిర్యాల ప్రజలు మద్దతుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఓబీసీ జేఏసీ వైస్ చైర్మన్ దిడ్డి విష్ణుమూర్తి, సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే, ఆకుల సంజీవరావు, బత్తుల ప్రకాష్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొల్లం లింగమూర్తి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలు సిరవేని స్వప్న, రాష్ట్ర కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరిగౌడ్, నాయకులు తవతం సత్యం, పాల్గొన్నారు.

సేవ్ సాయిల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-నస్పూర్



సేవ్ సాయిల్ పోస్టర్‌ను శ్రీరాంపూర్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ మట్టిని రక్షించు అనే నిదానంతో నిర్వహిస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు, ముఖ్యంగా భూమి సాంద్రత, వ్యవసాయం, పర్యావరణం గురించి ప్రజలకు అవగాహన నిర్వహించడం అభినందనీయమన్నారు. మనుగడ పేరుతో మనిషి అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్నా మట్టిని కాపాడుకోవడం ప్రధాన కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణ కార్యకర్త, సింగరేణి కార్మికుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం అన్న, భూమిని రక్షించడం తనకెంతో ఇష్టమని, వృత్తి రీత్యా సింగరేణి కార్మికునిగా పనిచేస్తూ పర్యావరణం గురించి గత 5 సంవత్సరాలుగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవ్ సాయిల్, సేవ్ ట్రీస్ అనే నినాదంతో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ మా వంతుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం ఆదేశిస్తే సింగరేణిలోని అన్ని ఏరియాలలో చెట్ల ప్రాముఖ్యత, చెట్ల నుంచి వచ్చే లాభాలు ఆక్సిజన్, భూమి సాంద్రత, పర్యావరణం వల్ల కలిగే లాభాలు వివరిస్తూ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జి రాజేశ్వరావు, శ్రీరాంపూర్ ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జి మారపల్లి బాపు, మందమర్రి ఏరియా ఇన్‌ఛార్జి గోపతి సత్యనారాయణ, ఆర్కే సెవెన్ మైనింగ్ పిట్ సెక్రెటరీ అయిల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలో అధికారులు భాగస్వామ్యం కావాలి



నవతెలంగాణ-తాండూర్

స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ రోహిత్‌తో కలిసి మండల స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామ స్వరాజ్యం సాధన దిశగా ప్రజల భాగస్వామ్యంతో ఆర్థిక సంవత్సర ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఆర్థిక సామాజిక అంశాలను గుర్తించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలలో రాజకీయ స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక బృందాలతో పాటు ప్రజలంతా భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు గ్రామపంచాయతీ భౌగోళిక స్వరూపాలను తెలిపే సామాజిక చిత్రపటం ద్వారా అక్కడి సమస్యలను వనరులను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర ప్రణాళికలో సామాజిక ఆర్థిక అంశాలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు మేజర్ గ్రామపంచాయతీలు వార్డుల వారిగా అభివృద్ధి ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళీధర్‌రావు, ఎంపీఓ సత్యనారాయణ, వెటర్నరీ డాక్టర్ భూమయ్య, పీహెచ్ఎన్ పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, ఐకేపీ ఏపీఎం పుమా నాయక్, ఏఈఓ శంకర్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు జీవోలను విడుదల చేయాలని అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఒక్కసారి కూడా కార్మికుల వేతనాలను పెంచలేదని తెలిపారు. 2021 జూన్ నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాలు జీఓలను విడుదల చేసిన, వాటిని గెజిట్ చేయకుండా కాలయాపన చేసిందని మండిపడ్డారు. జీఓలను గెజిట్ చేయాలని కార్మికులు అనేక పోరాటాలు చేసిన, 18 రోజుల పాటు సమ్మె సైతం చేసిన కేసీఆర్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగానే వ్యవహరించిందని, ఫలితంగా కేసీఆర్ ప్రభుత్వాన్ని కార్మిక వర్గం గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాని భారీ మెజార్టీతో గద్దెనెక్కించడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే కనీస వేతనాలజీఓలను గెజిట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీఓ నెంబర్ 22ను గెజిట్ చేసి కార్మికుల వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని ప్రజావాణిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులు చేసుకోవడానికి కదలి రావాలని కోరారు.

ఆలయంలో హుండీ పగులగొట్టిన దుండగులు



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని కానుకూరు గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో హుండీని గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు. సోమవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకోగా మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు చూసి స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్ గౌడ్‌కు, పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఆలయాన్ని పరిశీలించారు. సీసీ పుటేజీలను పరిశీలించారు. ప్రతి రోజు భక్తులు సమర్పించే నగదు హూండీని ప్రతి ఏడాది శ్రీరామ నవమి రోజున సీతారాముల కళ్యాణానికి ఖర్చు చేయడం జరుగుతుందని స్థానికులు తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రాంనగర్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 120మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళా కళాకారులు రెలా రే రేల సింగర్ శిరీష పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి చిలువేరి నీరోషా సుధీర్, ద్వితీయ బహుమతి తిరుమల, తృతీయ బహుమతి సురనేని వనితలు అందుకున్నారు. మిగితా వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేశ్, ఎంపీటీసీ హరిణి మధుసూధన్‌రావు, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయ, లింగంపల్లి రాజలింగం, పర్ల కనకయ్య, గుడ్ల రాజన్న పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-లక్సెట్టిపేట

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశ లకు దరఖాస్తు చేసుకోవాలని గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపా రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశలకు ఈ నెల 20న చివరి గడువు కాగ ఇంకా ఇదివరకు దరఖాస్తు చేసుకొని అభ్యర్థులు ఎవరైనా ఉంటే వెంటనే ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించటనికి టీజీటీడబ్ల్యూ.గురుకులం.తెలంగాణ.గవర్నర్.ఇన్‌ను సంప్రదించాలని సూచించారు.

రోటిగుడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని రోటిగుడా గల్ఫ్ సంక్షేమ సమితి, గ్రామ కమిటీని మంగళవారం ఆ గ్రామ గల్ఫ్ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాలాజీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉప్పు రాజరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పు మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఉప్పు తిరుపతి, కోశాధికారి పులిశెట్టి లవన్ కుమార్, అకౌంటెంట్ జలపెళ్ళి మల్లారెడ్డి, కార్యదర్శి గోనె గట్టయ్య, స్పీకర్ ఉప్పు సురేష్, అధికార ప్రతినిధి నిరటి మల్లేష్, మీడియా ప్రతినిధి శివనురి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిలు గోనె రాజేష్, ఉప్పు రవి, సలహాదారులు నిరటి రాజేందర్, బర్ల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 కోట్లతోని గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులకు అండగా నిల్వాలని కోరారు. గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందేలాగా చూడాలని కోరారు. స్థానికంగా ఉన్న గల్ఫ్ కార్మికులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ముగిసిన విష్ణు వర్ధన్ స్మారక క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-తాండూర్

మండలంలోని బోయపల్లిలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన మాసాడి విష్ణువర్ధన్ స్మారక క్రికెట్ పోటీలు మంగళవారం ముగిసాయి. టోర్నమెంట్‌లో ఎనిమిది జట్టు పాల్గొనగా తుపాకుల రాంబాబు జట్టు మొదటి బహుమతి గెలుచుకున్నారు. గొండగూడెంకు చెందిన బొజ్జా రావు జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గదేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి కుమారుడు విష్ణువర్ధన్ క్యాన్సర్ వ్యాధితో మరణించగా ఆయన స్మారకార్థం ప్రతి ఏటా స్థానికంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి శ్రీరాములు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవంలో ఉపసర్పంచ్ రౌతు వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, నాయకులు మాసాడి నారాయణ, లక్ష్మీనారాయణ చెరుకు శ్రీనివాస్ శశివర్ధన్, కీర్తివర్ధన్ పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

నవతెలంగాణ-కౌటాల

వికసిస్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిద్దార్థ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఐదుగురు లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్‌లు అందజేసి గ్యాస్ ఏజెన్సీ డీలర్ దుర్గం జానకిరావ్ తెలిపారు. ఈ వికసిస్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి, ఏఎన్ఎం రజిని, ఆరోగ్యమిత్ర మందాకిని ఉన్నారు.

ఎస్పీని కలిసిన సీడబ్ల్యూసీ సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ ఎస్పీగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన గౌస్‌ఆలంను జిల్లా బాలల సంరక్షణ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో బాలల సంరక్షణ అంశాలపై కాసేపు ఎస్పీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, సీడబ్ల్యూసీ సభ్యులు సమీర్ ఉల్లాఖాన్ ఉన్నారు.

సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం హేయమైన చర్య

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గుంటూరు కారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్‌కు మతి భ్రమించిందని ధ్వజమెత్తారు. శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్‌బాబు జరిగిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తక్షణమే సినిమా నుంచి తొలగించేలా సెన్సార్ బోర్డ్ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ ఆందోళనలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మెస్రం హరీష్, కుమ్ర భీమ్‌రావు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన విజయ డెయిరీ మాజీ చైర్మెన్



నవతెలంగాణ-తలమడుగు

కొత్తగా బదిలీపై వచ్చిన ఎస్పీ గౌస్‌ఆలంను మంగళవారం విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణంలో ఆకట్టుకున్న జడకొప్పులాట



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంతరించిపోతున్న సాంస్కృతి కళలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఆదిలాబాద్ పట్టణంలోని రామచంద్ర గోపాల కృష్ణ మఠం అవరణలో మంథనం ఒక సంకల్పం కళా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న జడకోప్పు కోలాటం కార్యక్రమానికి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి నిర్వాహకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జడకోప్పు కోలాటం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

మాజీ మంత్రి రామన్నను కలిసిన బోథ్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్నను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని మాజీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే పలు రాజకీయ అంశాలపై చర్చించారు. పార్టీ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి ఇతర అంశాలపై ఇరువురు చర్చించారు. ఆయన వెంట ఎంపీపీ ప్రీతంరెడ్డి ఉన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం ను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం అందజేశారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు రంగినేని శాంతన్‌రావు, అర్బాత్, మోసిన్, కపిల్, రామకృష్ణా ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహించాలని బామ్ సేఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మెకానే డిమాండ్ చేశారు. ఈవీఎం హటావో, దేశ్ బచావో నినాదంతో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బామ్ సేఫ్, బహుజన్ ముక్తి మోర్చా, బీఎంపీ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న ధర్నాలో భాగంగా నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ మేరకు గణేష్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్‌తో పాటు అనేక దేశాలు ఎన్నికల్లో ఈవీఎం యంత్రాలను ఉపయోగించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలను నిర్వహిచేందుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. ధర్నాలో నాయకులు సయ్యద్ ఆరిఫ్, షేక్ షకీల్, వాసుదేవ్, గంగారాం, గోపి, విద్య సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-దండేపల్లి

సంక్రాంతి సంబురాలు ఆది, సోమ వారాల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు ఉదయం నుంచే వారి ఇళ్ల ముందు కల్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మహిళలు ఇళ్లల్లో గుమగుమలాడే పిండి వంటకాలు చేశారు. ఆయా గ్రామాల్లో పండగ పురష్కరించుకుని చిన్నాపెద్ద తేడా లేకుండా గాలిపటాలను ఎగురవేస్తూ సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మహిళలు ముగ్గులు వేయగా పురుషులు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందించారు.



పెంచికల్‌పేట్ : మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పండుగ రోజున మహిళలు ఇంటి ముందు రంగవల్లులను వేశారు. కనుమ పండుగ సందర్భంగా మహిళలు నోములు మొక్కుకొని ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు.

తాంసి : సంక్రాంతి పండుగను పురస్కారించుకొని సోమవారం మండల కేంద్రంలోని రామేశ్వర అలయంలో గ్రామసర్పంచ్‌తో పాటు గ్రామస్తులు సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్ మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళకు ఒక పండుగ వాతావరణంతో పాటు వారి కల నైపుణ్యం గుర్తించడానికి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు సహకారంతో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మహేందర్‌రెడ్డి, కాంతరెడ్డి, ఉమేష్, చినరాంరెడ్డి, రామన్న యాదవ్, రజనీకాంత్ ఉన్నారు.





పోలీస్‌స్టేషన్ ఎదుట పారిశుధ్య కార్మికుల బైటాయింపు

నవతెలంగాణ-బోథ్



పంచాయతీ పారిశుధ్య కార్మికులు తమపై అకారణంగా దొంగతనం మోపినందుకు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. మండలంలోని సొనాల గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులపై అకారణంగా రూ. 10 లక్షల విలువగల మిషన్ భగీరథ వాల్వ్ దొంగతనం చేశారనే అనుమానంతో సోమవారం రాత్రి విచారణ పేరుతో లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. అలాగే నిరసన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్మ సమాజ్ పార్టీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో దాదాపు రెండు గంటల పాటు నిరసన చేపట్టారు. దీంతో సీఐ కల్పించుకొని సరైన విచారణ చేస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వెంకటేష్, గణేష్, అశోక్, రఘువీర్ ప్రసాద్, రమేష్, అంబేద్కర్ సంఘాల నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పక్కాగా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనేనని మాజీ మంత్రి జోగు రామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు బీఆర్ఎస్ నాయకులు తిరిగి జోగు రామన్న సారథ్యంలో బీఆర్ఎస్ గూటికి చేరారు. రామన్న వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి పున :స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎంపీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కైవసం చేసుకుంటుందని అన్నారు. ఇటీవల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క నిర్మల్ పర్యటన సమయంలో తమ గ్రామాల సమస్యలను విన్నవించడానికి వెళ్లిన పలువురు పార్టీ నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారని సర్పంచ్లు సైతం ఆరోపించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించడానికి వెళ్లిన తమకు కాంగ్రెస్ కండువాలు వేశారని తిప్ప సర్పంచ్ మడావి కిషన్, హత్తిగుట్ట సర్పంచ్ చందు, బేల మండల నాయకులు కుమ్ర రాజు ఆరోపించారు. తాము బీఆర్ఎస్‌ను వదిలే ప్రసక్తే లేదని, జోగు రామన్న వెంట సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, గండ్రత్ రమేష్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, సోనేరావు, సంతోష్, కుమ్ర రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాందేవ్ జాతరను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నార్నూర్

ఖాందేవ్ జాతరను విజయవంతం చేయాలని నార్నూర్ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కొలువైన తొడసం వంశీయుల ఆరాధ్య దైవం ఖాందేవుని జాతరను విజయవంతం చెద్దామని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తొడసం వంశీయుల గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని ముందుకు సాగిస్తామని అన్నారు. ఈ నెల 25వ తేదీన పుష్య పౌర్ణిమ నాడు ఖాందేవుడికి ప్రత్యేక పూజలు చేయడం ద్వారా జాతర ప్రారంభమవుతుందని అన్నారు. జాతరలో కుస్తీ, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి ఏడాది లాగా జాతర విజయవంతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ ఇన్‌చార్జ్ చైర్మెన్ సురేష్ అడే, ఎంపీటీసీ పరమేశ్వర్, ఉప సర్పంచ్ మహేందర్, ఖాందేవ్ జాతర కమిటీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఉర్వేత రుప్‌దేవ్, మాజీ జెడ్పీటీసీ జ్ఞానోబా పుష్కర్, నాయకులు రాథోడ్ ఉత్తం, తుడం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, పంచాయతీ రాజ్ ఏఈ దర్మేందర్, కోఆప్షన్ సభ్యులు దస్తగిర్, ఫ్యాక్స్ డైరెక్టర్ కాంతారావ్, దళిత నాయకుడి నర్సింగ్ మోరే, దేవ్‌రావ్ లోఖండే, సర్పంచ్ చౌహాన్ యశ్వంత్‌రావ్, మాజీ ఉపసర్పంచ్ దాడే అలి, కొరాల మహేందర్ పాల్గొన్నారు.

అలరించిన కుస్తీ పోటీలు

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని రామ్‌నాయక్ తండాలో నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి. ఈ పోటీలు ప్రతి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం శివశంకర్ జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజు జాతర నిర్వహించడం ఇక్కడి ప్రజల ఆనవాయితీ ఉందని అన్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు మండలంలో ఉన్న ఆయా గ్రామస్తులతో పాటు చుట్టూ ప్రక్కల ఉన్న తానూర్, ముధోల్, బైంసా కుంటాలతో పాటు మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో మల్లయోధులు పాల్గొన్నారు. ఈ పోటీలను ముందుగా గ్రామస్తులు ప్రత్యేకపూజలు చేసి కుస్తీ పోటీలు ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.7వేలు రెండో బహుమతి రూ.5వేలను అందజేశారు. ఈ పోటీలను గ్రామంలో ఉన్న చవాన్ పరివారం వారు ప్రతి ఏడాది నిర్వహించారు. ఈ పోటీలకు తిలకించడానికి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి కేరింతలు కొట్టారు. ఇందులో గెలుపొందిన మల్లయోధులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో ఎలాంటి అవాంఛనీయ, సంఘటనలు జరగకుండా, ఎస్సై ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు. అనంతరం అక్కడకి వచ్చిన ప్రజలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు రాథోడ్ శంకర్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, గ్రామ పెద్దలు చవాన్ పరివారం ఉన్నారు.



విద్యార్థులకు త్వరలో కెరీర్ గైడెన్స్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా యువతకు కెరీర్ గైడెన్స్ అందించడంతో పాటు తన వంతుగా విస్తృత సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు బీజేపీ నాయకులు, సినీ నటుడు అభినవ సర్దార్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం ధర్మం కోసం పాటుపడాలన్న ఉద్దేశంతో బిజెపిలో ఇటీవల రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో చేరానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం దేశం కోసం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితుడైన బీజేపీలో చేరానన్నారు. అభినవ సర్దార్ ఫౌండేషన్ ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. తన బాల్యం నుండి సినీ నటుడి స్థాయి వరకు ఎదిగిన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాతో తనకు విడదీయలేని బంధం ఉందని, జిల్లా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. టూరిజంలో ఆదిలాబాద్ మరింత ముందుండాలని, సినీ పరిశ్రమ ద్వారా టూరిజం అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. యువతకు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని వివరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తాంసి

మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన చింతలపెల్లి రవీందర్ రెడ్డి గత రెండు రోజుల కింద అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న వయస్సులో ఆకాల మరణం చెందడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆయన మృతికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట సర్పంచ్ నర్సింగ్, మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, రఘు, వెంకన్న, కేశవ్‌రెడ్డి, కేదారీశ్వర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, అరుణ్ ఉన్నారు.

గ్రంథాలయ ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-తలమడుగు

పేద మధ్యతరగతి, విద్యార్థులతో పాటు గ్రామస్తులు తమ మేథో శక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రుయ్యాడి గ్రామంలో గ్రంథాలయాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో చదువుకున్న విద్యార్థులు ఏకమై గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడంతో అభినందనీయమని అన్నారు. తన వంతుగా మౌళిక సదుపాయాల కల్పనకు జెడ్పీ నిధుల నుంచి లక్షరూపాయలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయ భవనం సమాకూర్చి, స్టడీ మెటీరియల్ కొరకు గ్రామానికి చెందిన దాతలు లోక ప్రవీణ్‌రెడ్డి రూ.5వేలు, ఇందూర్ దివాకర్ 10 స్టడీ కుర్చీలు, పుండ్రు లింగారెడ్డి మాసపు మాగజైన్స్ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పుండ్రు పోతారెడ్డి, అంబేద్కర్ సంఘం యూత్ అధ్యక్షులు బిట్ల చైతన్య, సొసైటి సీఈఓ మోతి శ్రీనివాస్, నిట్టేడి గంగాధర్, గోనెలా గంగన్న, వెంకటేష్ యాదవ్, గాజుల సాంబశివ్, మల్లేష్ యాదవ్, ధనంజయ్, చెన్నాల సాయి, సతీష్‌రెడ్డి, భూమన్న, బొజ్జ గంగన్న, గంగన్న, యువకులు పాల్గొన్నారు.

ఉచితంగా గాలిపటాల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణం కైలాసనగర్ కాలనీకి చెందిన దెబ్బడి ఉల్లాస్ సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు చిన్నారులకు పతంగులు, దారం రీళ్లు, మాంజా ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇందులో భాగంగా ఈ అనవాయితీని ఈ సంవత్సరం కూడా కొనసాగించి సోమవారం పిల్లలకు గాలి పటాలు అందజేశారు. పిల్లలు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంటూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పండుగ ప్రాముఖ్యత తెలియజేయడానికి పతంగులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో ఈనెల 17న బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్ కే.కల్పన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజల సలహాలు, సూచనలు, ఫిర్యాదులకు 9959226002ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.